కాపు/తెలగ/బలిజ/ఒంటరి కుల అవివాహితులకు సువర్ణావకాశం

తెలుగింటి వివాహ పరిచయాలకు ఆత్మీయ వేదిక అయిన ఈనాడు పెళ్లిపందిరి, కాపు/తెలగ/బలిజ/ఒంటరి కుల అవివాహిత వధూవరులకు ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం నిర్వహిస్తుంది.

నేడు, రేపు కాపు/తెలగ/బలిజ/ఒంటరి కుల వధూవరులకు ఈనాడు పెళ్లిపందిరి ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ కార్యక్రమం

రాజమండ్రి ఈనాడు కార్యాలయంలో (1వ అంతస్తు, భాను టవర్స్, క్యామిల థియేటర్ ఎదురు) ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వివాహం కోసం ఎదురుచూస్తున్న వారు, సంబంధిత కుటుంబీకులు **నేడు (06 జూన్ 2026, శనివారం), రేపు (07 జూన్ 2026, ఆదివారం)** ఉదయం 9 గం. నుంచి సాయంత్రం 5.30 గం. వరకు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రొఫైల్‌ను ఉచితంగా రిజిస్టర్ చేసుకోవచ్చు.

- మరిన్ని వివరాలకు **8008621414 & 9247528829** ఫోన్ నంబర్లను సంప్రదించవచ్చు.
- ఉచిత ప్రొఫైల్ రిజిస్ట్రేషన్ ఫోన్ ద్వారా కూడా చేసుకోవచ్చు. రిజిస్ట్రేషన్ చేయడంవలన వధూవరుల బయోడేటా, ఫొటోలు పైన తెలిపిన ఫోన్ నంబర్లకు సంప్రదించి వాట్సాప్ ద్వారా పంపవచ్చు.

ఇంధన పొదుపు.. ప్రకృతికి వెలుగు

పెద్దాపురం: పర్యావరణాన్ని పరిరక్షిస్తూ భవిష్యత్తు తరాలకు గ్రీన్ జోన్ ఇవ్వాల్సిన కర్తవ్యం, బాధ్యత మనందరిపై ఉందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ, ఎనర్జీరంగ సాధికారత సంబంధాలశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. ర్యాలీలో సైకిల్ తొక్కి, ఉత్సాహం నింపారు. పెద్దాపురం నుంచి జగంపేట వైపు మార్గంలో మొక్కలు నాటారు. రాష్ట్రంలో 31 శాతం ఉన్న గ్రీన్ బెల్ట్‌ను 50 శాతానికి పెంచాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ లక్ష్యానికి అనుగుణంగా పనిచేయాలన్నారు. సూరంపాలెం దారిలో నిర్మాణంలో ఉన్న ఎంఎస్ఎంఈ పార్కును ఎమ్మెల్యే చిరంజీవులతో కలిసి పరిశీలించారు

జగంపేట (గ్రామీణం): మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించండని తెదేపా శ్రేణులకు పాలిట్ బ్యూరో సభ్యుడు జ్యోతుల నెహ్రూ అన్నారు. పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రావులమ్మన గరోలీని పార్టీ కార్యాలయం నుంచి గండేపల్లి మండలం జెడ్. రాగంపేటలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వరకు ఎన్‌హెచ్-16 మీదుగా 8.కి.మీ. సైకిల్ తొక్కి, సందేశ్ చేశారు. నెహ్రూ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం కాలుష్యాన్ని నివారించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు.

సత్యదేవుని దర్శించుకున్న పట్నా హైకోర్టు న్యాయమూర్తి

న్యాయమూర్తికి ప్రసాదం అందిస్తున్న ఏఈవో

అన్నవరం: అన్నవరం సత్యనారాయణ స్వామిని పట్నా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ అలిషేక్ రెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికారు. వేద పండితులు ఆశీర్వచనం గావించారు. ఏఈవో శ్రీనివాస్.. న్యాయమూర్తికి స్వామి చిత్రపటం, ప్రసాదం అందించారు.

లైంగిక దాడిపై విచారణకు ఎస్పీ ఆదేశాలు

పెద్దాపురం, న్యూస్‌టుడే: పెద్దాపురం మండలంలోని ఓ కళ్లఫారంలో పనిచేస్తున్న మానసిక వైద్యాంగురాలిపై యజమాని లైంగిక దాడికి పాల్పడిన నట్టు అందిన మేరకు ఎస్పీ బిందుమాధవ్ విచారణకు ఆదేశాలు జారీ చేశారు. ఈ ఆహాయత్యంపై గత నెల 27న 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎస్పీ విచారణ చేసి సమగ్ర నివేదిక ఇవ్వాలని పట్టణంలో విధులు నిర్వహిస్తున్న అధికారికి బాధ్యతలు అప్పగించారు.

కాకినాడలో కాంచీపురం నారాయణి సిల్క్స్ పునఃప్రారంభం

కాకినాడ మెయిన్‌రోడ్డులో షోరూంను పునఃప్రారంభిస్తున్న సినీ నటి అనసూయ

గాంధీనగర్: కాకినాడ మెయిన్‌రోడ్డులోని మసీదు సెంటర్ వద్ద కాంచీపురం నారాయణి సిల్క్స్ షోరూంను శుక్రవారం యాంకర్, సినీ నటి అనసూయ భరద్వాజ్ చేతుల మీదుగా పునఃప్రారంభించారు. తొలుత ఆమె జ్యోతి వెలిగించారు. అనంతరం షోరూంలోని పట్టు, చేనేత వస్త్రాలను పరిశీలించారు. అనసూయ మాట్లాడుతూ కంచిపట్టు సంప్రదాయాన్ని ప్రతిబింబించే ఇక్కడి చీరలు మహిళా లోకానికి వన్నె తెస్తాయన్నారు. సంస్థ డైరెక్టర్స్, హోల్‌డ్‌టైం డైరెక్టర్ పొట్టి వెంకటేశ్వర్లు, సంస్థ హోల్‌డ్‌టైం డైరెక్టర్ తిరుపతి దుర ప్రసాదరావు, మేనేజింగ్ డైరెక్టర్ గంగాబాబి మాట్లాడుతూ కాకినాడలో తమ షోరూంను పునఃప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. వివాహాది శుభకార్యాల్లో కాంచీపురం పట్టు వెరైటీలు, కాకినాడ పరిసర వాసులను అలరిస్తాయని చెప్పారు. ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక ఆఫర్లు ఇస్తున్నట్లు తెలిపారు.

తెలుగు గలగలా.. లెక్కలు చకచకా..

పిల్లలో అభ్యసన సామర్థ్యాలు పెంచేందుకు ప్రత్యేక శిక్షణ

సీతానగరం, రాజానగరం, న్యూస్‌టుడే: అసర్, నాస్, శ్లాస్ వంటి కొన్ని నివేదికల ప్రకారం కొంతమంది 10వ తరగతి విద్యార్థులకు సైతం తెలుగు, గణితంలో ప్రాథమిక అవగాహన ఉండట్లేదు. ఈ సమస్యకు పరిష్కారం చూపాలనే లక్ష్యంతోనే విద్యాశాఖ పౌండేషన్ లిటరసీ, న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా ప్రీ ప్రైమరీ-1లో 3-4 ఏళ్ల చిన్నారులకు, ప్రైమరీ-2లో 4-5 ఏళ్ల లోపు చిన్నారులకు ఆటపాటలతో కూడిన విద్యా బోధన చేయనున్నారు. అయిదేళ్లు నిండిన వారికి ప్రైమరీ తరగతులు నిర్వహిస్తారు.



రాజానగరం: శిక్షణలో ఉపాధ్యాయులు

అయిదు జిల్లాల డీఆర్టీలకు..

ప్రాథమిక దశలోనే గట్టి పునాది ఉండటం ద్వారా సామర్థ్యాల పెంపుతో పాటు భవిష్యత్తులో మంచి ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ఈ ఉద్దేశంతో రెండు భాగాలుగా విభజించారు. పూర్వ ప్రాథమిక విద్యను జ్ఞానజ్యోతిగా, ప్రాథమిక విద్యను జ్ఞానప్రకాశ్‌గా పేర్కొంటూ బోధన చేస్తారు. దీనికి సంబంధించి డా. బీఆర్. అంబేద్కర్ కోనసీమ, కాకినాడ, పోలవరం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలకు చెందిన 287 మంది డీఆర్టీలకు అయిదు రోజుల శిక్షణ ఇచ్చారు. వీరు ఆయా జిల్లాలకు వెళ్లి మండలానికి ముగ్గురు ఉపాధ్యాయుల చొప్పున శిక్షణ ఇస్తారు.

వెనుకబడిన విద్యార్థులకు..

తెలుగు, గణితంలో పిల్లల సామర్థ్యాల పెంపొందించేలా ఎలా బోధించాలనే అంశాన్ని శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. వెనుకబడిన విద్యార్థులకు ఈ విధానంలో ఎంతో మేలు జరుగుతుంది. మంచి పనితీరు వస్తాయని ఆశిస్తున్నాం.

- కె.వాణి, పసలపూడి జ్యోతిర్మయి, ఉపాధ్యాయులు, రాజానగరం

అన్ని పాఠశాలల్లో అమలు..

పిల్లలకు సులువుగా ఎలా బోధించాలి అనే అంశంపై శిక్షణ కార్యక్రమాలు జరిగాయి. ఇక్కడ నేర్చుకున్న అంశాలను డీఆర్టీలు క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులకు బోధిస్తున్నారు. వారు పాఠశాలల్లో అవగాహన పెడతారు. ఈ విధానంలో అన్ని స్థాయిల్లో విద్యార్థులు పురోగతి సాధిస్తారని భావిస్తున్నాం.

- పి.రాంబాబు, అకడమిక్ మానిటరింగ్ అధికారి, సమగ్ర శిక్షా, అంబేద్కర్ కోనసీమ జిల్లా

అనంతబాబుకు వసతుల కల్పన పిటిషన్‌పై ఈనా తీర్పు

ఈనాడు, రాజమహేంద్రవరం: కాకినాడలో దారుణ హత్యకు గురైన దళిత యువకుడు వీరపు సుబ్రహ్మణ్యం కేసులో ప్రధాన నిందితుడు, రాజమహేంద్రవరం కేంద్ర కారాగారంలో రిమాండ్ ఖైదీగా ఉన్న వైకాపా ఎమ్మెల్యే అనంతబాబు, తనను జైల్లో ప్రత్యేక వసతులు కల్పించాలని వేసిన పిటిషన్‌పై ఇరుపక్షాల వాదనలు విన్న ఏసీబీ కోర్టు న్యాయమూర్తి ఎల్.వెంకటేశ్వరరావు తీర్పును సోమవారానికి వాయిదా వేశారు. తనకు బీ కేటగిరీ సదుపాయాలు కల్పించాలని, ఇంటి భోజనం అనుమతించాలని అనంతబాబు పిటిషన్‌లో కోరారు. ప్రాసిక్యూషన్ తరఫున ప్రత్యేక పీపీ ముప్పాళ్ల సుబ్బారావు వాదనలు వినిపించారు. ● సుబ్రహ్మణ్యం హత్య కేసులో సాక్షులను బెదిరించిన మటన్‌కు సర్పరచిన పోలీస్‌స్టేషన్‌లో నమోదైన కేసులో ఏ1, ఏ7 వేసిన బెయిల్ పిటిషన్లపై.. ఎస్సీ ఎస్టీ చట్టంలోని సెక్షన్ ప్రకారం నిందితులకు రిమాండ్ ఇవ్వనందున, ఈ కోర్టు పరిధిలోకి రాదని పిటిషన్‌ను తిరస్కరిస్తూ, సంబంధిత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసుకోవాలని న్యాయమూర్తి సూచించారు.

పర్యవేక్షణాధికారి, జూనియర్ అసిస్టెంట్ సస్పెన్షన్

అన్నవరం: అన్నవరం దేవస్థానంలో సెంట్రల్ స్టోర్స్ విభాగానికి చెందిన పర్యవేక్షణాధికారి టి. గుర్రాజు, జూనియర్ అసిస్టెంట్ కె.రమణబాబులను విధుల నుంచి సస్పెండ్ చేస్తూ ఈవో చక్రధరరావు ఆదేశాలిచ్చారు. నిత్యకల్యాణం రూ.1,500, రూ.2 వేల ప్రత్యేక్ష పాద్రాల భక్తులకు స్వామివారి చిత్ర, నామాలతో ఉండే కండువాలు, రవిక వస్త్రాలు అందిస్తారు. వీటిని గుత్తేదారుడు సకాలంలో సరఫరా చేయకపోవడంతో సాధారణ కండువాలు ఇచ్చారు. గుత్తేదారు నుంచి అవసరమైన స్టాక్ ముందే పొంది భక్తులకు అందించడంలో వీరు నిర్లక్ష్యం వ్యవహరించారు. దీంతో కొంత ఆర్థిక నష్టం వాటిల్లింది. ప్రతాలు, ఆలయ విభాగాల్లో ఇబ్బందులు ఏర్పడ్డాయి. వీరిద్దరినీ విధుల నుంచి తాత్కాలికంగా తొలగిస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఏడు రోజుల్లో వివరణ ఇవ్వాలన్నారు.

INTEGRATED TRIBAL DEVELOPMENT AGENCY RAMPACHODAVARAM, POLAVARAM DISTRICT-533288.

SHORT TENDER NOTICE

Rc.No. A4/ITDA/63/2026. Dated 06.06.2026.

Sealed tenders are invited from the Authorized Contractors for supply and erection of fencing along-with provision of Trevish to (18) Gokulam sheds constructed in various mandals within Rampachodavaram Agency Division. Sale of Tender Schedule from 06-06-2026 10.30 AM to 16-06-2026 12.30 PM at ITDA Office, Rampachodavaram. Tender forms can be obtained from the office of the Project Officer, ITDA, Rampachodavaram during working hours by paying tender cost of Rs.3000/- through DD in favour of the Project Officer, ITDA, Rampachodavaram. Interested tenderers should submit their sealed tenders in ITDA Office, Rampachodavaram before the tender closing date 16-06-2026 1.00 PM. Tender opening date 16-06-2026 3.00 PM. All terms and conditions mentioned in Tender documents.

Sd/- **S.Prasanth Kumar**, IAS.,
Project Officer, ITDA, Rampachodavaram.

ఉద్యాన రైతు అంబయ్యకు అవార్డు

కాకినాడ కలెక్టరేట్: ఉద్యాన పంటల సాగులో చూపిన కృషి, వినూత్న పద్ధతుల అమలు, సహచర రైతులకు అందించిన ప్రోత్సాహానికి యు. కొత్తపల్లి మండలం, యండపల్లికి చెందిన రైతు జి.అంబయ్యకు అవార్డు దక్కింది. తాడేపల్లిగూడెం మండలం వెంకట్రామన్నగూడెంలోని డాక్టర్ బైసెప్స్ ఉద్యాన విశ్వవిద్యాలయంలో నిర్వహించిన సదస్సులో ఆయనకు ప్రశంసాపత్రం, జ్ఞాపికను అందజేశారు. రైతు అంబయ్య అందిస్తున్న సేవలు అభినందనీయమని జిల్లా ఉద్యాన అధికారి టీపీ సిరిల్ ప్రశంసించారు. ఉద్యాన అధికారులు, శాస్త్రవేత్తలు అభినందించారు.

కోరమాండల్ నైపుణ్యాభివృద్ధి కేంద్రం ప్రారంభం



ప్రారంభోత్సవంలో మంత్రి శ్రీనివాస్, ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీలు పడ్మశ్రీ, రాజశేఖరం

సర్పవరం: కోరమాండల్ ఆధ్వర్యంలో నైపుణ్యాభివృద్ధి కేంద్రం ఏర్పాటుతో విద్యార్థుల్లో నైపుణ్యాలు పెరికిలిగి ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడానికి అవకాశం కలుగుతుందని రాష్ట్ర ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ పేర్కొన్నారు. కాకినాడ గ్రామీణం వాకలపూడిలోని కోరమాండల్ ఇంటర్నేషనల్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నైపుణ్యాభివృద్ధి సంస్థను కోరమాండల్ వైస్రస్ అరుణ్ అలగప్పన్ ఆధ్వర్యంగ ఎమ్మెల్యే నానాజీ, ఎమ్మెల్సీలు పడ్మశ్రీ, రాజశేఖరంతో కలిసి మంత్రి శ్రీనివాస్ ప్రారంభించారు. సంస్థ ఎండీ, సీఈవో శంకర సుబ్రమణియన్, మాజీ ఎమ్మెల్యే అనంతలక్ష్మి, డా.పప్పిడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ రమణబాబు రెడ్డితో కలిసి వాకలపూడి పారిశ్రామిక ప్రాంతంలో నిర్మాణంలో ఉన్న ఫ్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ భవనం, రమణయ్యపేట పారిశ్రామిక ప్రాంతంలోని సత్యదేవ ప్రింటింగ్ క్లస్టర్‌ను మంత్రి శ్రీనివాస్ పరిశీలించారు.

రైతులకు ఇబ్బందులేకుండా రహదారి నిర్మాణం



రహదారి నిర్మాణం పట్ల పంట కాలువను పరిశీలిస్తున్న అధికారులు, పాలకులు

కొత్తపల్లి, న్యూస్‌టుడే: కాకినాడ నుంచి అన్నవరం వరకు సాగరమాల నాలుగు వరుసల రహదారి నిర్మాణంలో భాగంగా ఇరువైపులా ఉన్న పంట భూములకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని గోదావరి తూర్పు డెల్టా వైర్స్‌స్ మురాల శెట్టి సునీల్‌కుమార్ తెలిపారు. రహదారి నిర్మాణంలో భాగంగా ఆయా ప్రాంతాల్లో సాగునీటి కాలువలు పూడ్చేయడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో శుక్రవారం రైతులతో సీటీఆరుదల, పాడా అధికారులు, గుత్తేదారు సంస్థ ప్రతినిధులు సమావేశమయ్యారు. రైతులు, అధికారులు కలిసి రహదారిలో పలు పంట కాలువలను పరిశీలించారు. మరో పక్క రోజుల్లో భూమూలకు సాగునీరు వచ్చే అవకాశం ఉన్నందున కాలువలు మూసేస్తే సాగు ఎలా చేసుకోవాలని రైతులు ప్రశ్నించారు. అర్జంగా రహదారి నిర్మిస్తే పొలాలకు వెళ్లేందుకు దారి కల్పించాలని కోరారు. దీనిపై గుత్తేదారు సంస్థ ప్రతినిధులు మాట్లాడుతూ ఎళ్లిడా పంట కాలువలు మూసేయలేదు కాలువలు నిర్మిస్తామన్నారు. పలు ప్రాంతాల్లో సర్వీస రోడ్లు నిర్మించాలని కోరగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని పాడా పీఓ శివదూప్రసాద్ తెలిపారు. దీతో సంతోష్‌కుమార్, నాయకులు రావు అక్కయ్య, జ్యోతుల శ్రీనివాస్, రావు చిన్నారావు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో వ్యాన్ బోల్తా

- ఇద్దరి పరిస్థితి విషమం
- ఏడుగురికి తీవ్రగాయాలు

బోల్తా పడిన వాహనం

చింతూరు: సరదాగా విహారయాత్రకు వెళ్తే వ్యాన్ బోల్తా పడి విషాదంగా మారిన ఘటన పోలవరం జిల్లా చింతూరు మండలంలోని తులసిపాక సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. ఎఎస్పీ హేమంత్‌కుమార్ వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం జి.మేడపాడు గ్రామానికి చెందిన వారితోపాటు మండపేట, పి.గన్నవరం, కడియం, రాజమహేంద్రవరం ప్రాంతాలకు చెందిన 24 మంది మారేడుమిల్లి ప్రాంతానికి విహారయాత్రకు వచ్చారు. ఈ ప్రాంతంలోని జలపాతాల్లో నీరు లేకపోవడంతో పోల్లూరు జలపాతానికి బయలుదేరారు. మార్గమధ్యంలో ఒక దగ్గర ఆగి దాహాన్ని తీర్చుకుని బయలుదేరగానే తులసిపాక సమీపంలో వ్యాన్ అదుపుతప్పి మూలమలుపులో రైలింగ్‌ను ఢీకొట్టి ఎగిరిపడింది. వ్యాన్ బోల్తాపడటంతో అందులో ప్రయాణిస్తున్న వారందరూ చెట్ల మధ్య విసిరేసినట్లు పడిపోయారు. వెంటే సమాచారాన్ని అందుకున్న మారేడుమిల్లి సీఆర్ఎఫ్ బెటాలియన్ క్షతగాత్రులను చింతూరు సామాజిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. వీరిలో రాజు, పుష్పల పరిస్థితి విషమంగా ఉండటంతో వారిని ఆరుపత్రికి తీసుకెళ్లారు. మరో ఏడుగురికి తీవ్రగాయాలయ్యాయి.

దివ్యాంగురాలి దుర్మరణం

వాహన రిజిస్ట్రేషన్‌కు వెళ్లి వస్తుండగా రహదారి ప్రమాదం



అనంతలక్ష్మి (ఫైల్ ఫోటో)

గొల్లప్రోలు: ఇటీవల ప్రభుత్వం అందించిన మూడు చక్రాల మోటారు సైకిల్‌కు రిజిస్ట్రేషన్ చేయించుకుని తిరిగొస్తూ రోడ్డు డివైడర్‌ను ఢీకొన్న ప్రమాదంలో ప్రత్తిపాడు మండలం వేములపాలెం గ్రామానికి చెందిన దివ్యాంగురాలు తుట్టా అనంతలక్ష్మి(40) మృతిచెందింది. చేబోలు శివారు 216 జాతీయ రహదారి కూడలిలో శుక్రవారం మూడు చక్రాల మోటారుసైకిల్ టైరు పంక్చరై డివైడర్‌ను ఢీకొట్టింది. ఉదయం చేబోలులోని తల్లిదండ్రుల ఇంటికి వచ్చి కత్తిపూడిలో మోటారుసైకిల్ రిజిస్ట్రేషన్ కోసం వెళ్లి పని ముగించుకుని తిరిగొస్తుండగా ప్రమాదం జరిగినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. మృతురాలి సోదరుడు సత్యనారాయణ పిర్యాదుతో మటన్‌పై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతురాలు అనంతలక్ష్మికి భర్త, కుమారుడు, కుమార్తె ఉన్నారు. అనంతలక్ష్మి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు.

టెండరు ప్రకటన

ఆర్.సి.నెం.86.ఎ1(యస్.యెస్) 2026. తేదీ.04.06.2026

ఎ.పి. సమగ్ర శిక్ష కాకినాడ జిల్లా, కాకినాడ (ఎస్.ఎస్.) వారి ఆధ్వర్యంలో 07 కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయములకు (కే.జి.బి.వి) 2026-27 విద్యా సంవత్సరంలో కూరగాయలు, బిస్కెట్, అరటి పళ్ళు, అల్లం, వెల్లుల్లి, ఎండు కొబ్బరి, పచ్చి కొబ్బరి సరఫరా చేయుటకుగాను సీల్డ్ కవరు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు పారం ఖరీదు రూ.50,000/- లను డీ.డీ రూపంలో శ్రీయుత జిల్లా కలెక్టర్ మరియు వైస్రస్, సమగ్ర శిక్ష, కాకినాడ, కాకినాడ జిల్లా వారి పేరున చెల్లించి సమగ్ర శిక్ష కాకినాడ వారి కార్యాలయములో సమర్పించి టెండరు దరఖాస్తులను ది.08-06-2026 తేదీన ఉదయం 10.00 గంటల నుండి ది.16-06-2026 సాయంత్రం 05.00 గంటల లోపు సమగ్ర శిక్ష, కాకినాడ వారి కార్యాలయము నందు సమర్పించగలరు. ది.17-06-2026 తరువాత వచ్చిన టెండరు దరఖాస్తులు స్వీకరించబడవు. సదరు టెండర్లను ది.18-06-2026న మధ్యాహ్నం 03.00 గంటలకు శ్రీయుత జాయింట్ కలెక్టర్, కాకినాడ జిల్లా, కాకినాడ వారి సమక్షంలో తెరవి అందరు చేయబడును. ఎట్టి కారణములు చూపకుండానే సదరు టెండర్లను పాడిగింపుట గానీ, రద్దు చేయుటకు గానీ, వాయిదా చేయుటకు గానీ జిల్లా కొనుగోలు కమిటీ వారికి పూర్తి అధికారము కలదు.

జాయింట్ కలెక్టర్ మరియు చైర్మన్,
జిల్లా కొనుగోలు కమిటీ, కాకినాడ జిల్లా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రస్ట్‌డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జె. శ్రీకాంత్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం. 80994 44378, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 89858 67892

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)ను 9(1) నిబంధనలతో చదువబడిన (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 (క్రారం నెంబర్ 13(4) క్రింద దిగువ తెలిపిన జస్ట్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి దిగువ సంతకదారు బాధపడిన రుణగ్రహీతకు సాధ్యమైన చోటనున్నవి, బ్యాంకు బాకాలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాస్థిర ఆస్తులను ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఉన్నది ఏలా వున్నది కక్షుత అంటే" మరియు "అక్కడ ఏమున్నదో అదే పద్ధతి" పద్ధతిన నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు బహిరంగంగా తెలియజేయడమైనది మరియు దిగువన నిర్వహించిన దినము తెలుపబడినది.

ఋణగ్రహీత(లు) : శ్రీ బోరా శ్రీనివాసరెడ్డి, తండ్రి : లేటు బి. అప్పల రెడ్డి, #53-17-9/1, ఎన్‌హెచ్-5 రోడ్డు, రయగాలా స్టీల్స్ ప్రక్కన, మల్లిలపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530013. శ్రీమతి సిద్ధమాలాల శ్రీదేవి, తండ్రి : శ్రీ ఎన్. వెంకట రమణ, అలియాస్ శ్రీమతి బోరా శ్రీదేవి, భర్త : బోరా శ్రీనివాసరెడ్డి, ఇ.నెం.53-17-9/1, ఎన్‌హెచ్-5 రోడ్డు, రయగాలా స్టీల్స్ ప్రక్కన, మల్లిలపాలెం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530013. మీమాంప్ నోటీసు తేదీ: 17-09-2020

మీమాంప్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.15-09-2020 నాటికి రూ.1,29,30,445.45/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.30-05-2026 నాటికి రూ.2,02,05,626.08 పై + తేది.31.05.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

సేల్ డీడ్ నెం.5904/2006, తేది.16.10.2006 ప్రకారం శ్రీమతి సిద్ధమాలాల శ్రీదేవి అలియాస్ శ్రీమతి బోరా శ్రీదేవి, తండ్రి : శ్రీ ఎన్. వెంకట రమణ గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : తూర్పు గోదావరి జిల్లా, తుని సబ్ రిజిస్ట్రార్ ఏరియా, పిఠాపురం, పట్టా నెం.79, సర్వే నెం.181/2ఎ లోని 4186.6 చదరపు మీటర్లు గల భాగ్య స్థలం యొక్క అన్ని రిజిస్ట్రర్డ్ సేల్ డాక్యుమెంట్ నెం.5904/2006, తేది.16.10.2006 ప్రకారం శ్రీమతి సిద్ధమాలాల శ్రీదేవి, తండ్రి : శ్రీ ఎన్. వెంకట రమణ గారిచే చెందినది. హద్దులు : తూర్పు : యర్రా వరహాలన్నగు గారి భూమి, దక్షిణం : బైపాస్ రోడ్డు, పడమర : ఎమ్. గురుమూర్తి & ఎ. సోమన్న గార్ల భూమి, ఉత్తరం : ఖాళీ మరియు ఆర్మాత కొండ.

రిజర్వు ధర : రూ.2,64,00,000/- ధరావతు : రూ.26,40,000/- బిడ్ పెంపుదల : రూ.1,00,000/-

ఇ-వేలం తేదీ : 23-06-2026 సమయం : ఉ॥ 11.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

ఆస్తి తనిఖీ తేదీ మరియు సమయం: తేది: 06-06-2026 నుండి 22-06-2026 వరకు ఉ॥10.00 గంటల నుండి సా॥ 04.00 గంటల వరకు

గమనిక : ఋణగ్రహీత/హామీదారు డి.ఆర్.టి, విశాఖపట్నం నందు ఎస్.ఎ.నెం.522/2023 దాఖలు చేసినారు. కాన్సీ, స్టే లేదు.

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క నియమనిబంధనలు పేరుకు : స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో పిర్యాదులేనిచో బిడ్డింగ్ తేదీకి రెండురోజుల ముందుకి, వేలం యొక్క వివరములు మెరుగుగా వాటి గురించి సర్వేక్షణ ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/auction-psb/x-login & https://baanknet.com & బోర్డ్ ప్రోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు పన్నులన్నవి కొనుగోలుదారునిగా వారే భరించవలసిన.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : అర్హులవ్వ మన్న వల్లరు 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (డెబ్బై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ అన్నట్లే నడరు మెత్తమున్న TDS @1% వర్తిస్తుంది. కావున సంబంధిత విధుగ్రహీతగారీలందాన గమనించుటలో బిడ్డర్లు తగు చేయగలరు. కావున సంబంధిత విధుగ్రహీతగారీలందాన గమనించుటలో బిడ్డర్లు తగు చేయగలరు. ఇట్లు - బ్యాంక్ ఆఫ్ ఇండియా

తేది:30-05-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

ధరపలకు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూపాలలో)
కొత్తకొబ్బరి బండి (వియ్యంకి)	14,000
పాతకాయ గమనం	28,000
కొత్తకాయ గమనం	24,000
పీచు కాయ (వియ్యంకి) గమనం	27,000
పీచు కాయ (మక్కువ) కాయ గమనం	23,000
పాత (మక్కువ) కాయ	15,000-16,000
కొత్త (వియ్యం) కాయ	15,000-16,000
కొబ్బరిబూరా మార్కెట్ 15 కిలోల కిలో	5,000 350

గమనిక: అంబాజీపేట కొబ్బ